ప్రజాశక్తి

శుక్రవారం 7 జులై 2023 8 పేజీలు



ఎన్టీఆర్



కృష్ణా

వేతనాలపై శీతకన్ను

- మూడు నెలలుగా పెండింగ్
- ఏ శాఖ ఇవ్వాలో లేల్చని ప్రభుత్వం
- జీవనం గడవకు ఇబ్బందులు పడుతున్న ఆయాలు, స్వీపర్లు, వాచ్‌మెన్లు



ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు, స్వీపర్లు, వాచ్‌మెన్‌లకు నెలల తరబడి వేతనాలు రావడంలేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వారు తమ గోడు చెప్పుకోవడానికి కూడా వీలు లేకుండాపోయింది. వీరి వేతనాలు అటు విద్యాశాఖ తరుపున ఇస్తారో లేక నగరపాలక సంస్థ తరుపున ఇస్తారో తెలియని అయోమయ పరిస్థితిలో వారు ఉన్నారు. తమకు రావాల్సిన వేతనాలపై విఎంసి కమిషనర్‌కు విన్నవించుకునేందుకు ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చేందుకు ప్రయత్నించారు. అర్జీ ఇచ్చేందుకు విఎంసి కార్యాలయానికి వచ్చిన ఆయాలు, వాచ్‌మెన్‌లు, స్వీపర్లను 'స్పందన'లో అర్జీ ఇవ్వడానికి వీల్లేదని, అదనపు కమిషనర్ (జనరల్) వద్దకు వెళ్లి చెప్పుకోండని చెప్పి అధికారులు వెనక్కి పంపారు. వీరికి ఒక్కొక్కరికి నెలకు రూ.8 వేల చొప్పున వేతనం ఉంది. . నగరంలోని 104 మున్సిపల్ పాఠశాలల పరిధిలో సుమారు 100 మంది పనిచేస్తున్నారు. వీరికి గత ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు మాసాలపాటు సుమారు రూ. 25 లక్షల వరకు వేతనాలు రావాల్సి ఉంది. మున్సిపల్ పాఠశాలల్లోని ఆయాలు, స్వీపర్లు, వాచ్‌మెన్‌ల పర్యవేక్షణతోపాటు వేతనాలు కూడా విద్యాశాఖకు బదిలీ చేస్తూ గత ఏడాది జూన్లో రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. అయితే ఈ జీఓ ప్రకారం వేతనాలు ఇవ్వడానికి నిధులు లేవని, తాము కూడా ఏమి చేయలేమని ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఒ) ఏకంగా నగరపాలక సంస్థ ఉన్నతాధికారులకు ఈ ఏడాది జనవరి 1వ తేదీన రాతపూర్వకంగా లేఖ పంపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి నగరపాలక సంస్థ అధికారులు రెండు నెలల క్రితం నివేదిక పంపారు. కానీ నేటికీ ఎటువంటి సమాధానంగానీ, సమాచారంగానీ ప్రభుత్వం వద్ద నుండి రాలేదు. పెరిగిన ధరలు, ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే... వీరికిచ్చే వేతనాలు అతి తక్కువని చెప్పక తప్పదు. ఆ తక్కువ వేతనాలను కూడా నెలల తరబడి ఇవ్వకపోగా, ఎవరివ్వాలనే అంశాన్ని తేల్చకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు. కుటుంబాలు గడవ లేని పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోందని ఆయాలు, స్వీపర్లు, వాచ్‌మన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతూ నాడు-నేడు పనులను చేపట్టిన ప్రభుత్వం....మరోవైపు ఆరంగంలో పనిచేస్తున్న వారికి వేతనాలు ఇవ్వకపోవడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వారికి ఇవ్వాల్సిన మూడు మాసాల పెండింగ్ వేతనాలను సత్వరమే మంజూరు చేయాలని, లేకపోతే ఆందోళనబాట పట్టక తప్పదని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ హెచ్చరిస్తున్నారు.



కృష్ణాయపాలెంలో లేఅవుట్లు

రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై సందిగ్ధం

- 8న సిఎంచే శంకుస్థాపన లేనట్లే !
- కోర్టు కేసులు తేలే వరకు నిధులు ఇవ్వబోమన్న కేంద్రం
- అయోమయంలో ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల లబ్ధిదారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధానిలో పేదల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం మొండిచేయి చూపింది. కోర్టుల్లో కేసులు తేలేవరకు ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వబోమని తేల్చిచెప్పింది. కేంద్రం ప్రకటనతో ఇళ్ల నిర్మాణ వ్యవహారం సందిగ్ధంలో పడింది. లబ్ధిదారులు తమ పరిస్థితి ఏమిటోననే అయోమయంలో ఉన్నారు. రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి ఈనెల 8న తాను శంకుస్థాపన చేస్తానని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి గతనెల 26న రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు మండలం వెంకటపాలెంలో జరిగిన ఇళ్ల స్థలాల పంపిణీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందుకుగాను నెల రోజులుగా జిల్లా అధికారులు హడావుడి చేశారు. దాదాపు నెలరోజులపాటు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ జరిగింది. వారంలోగా పట్టాల పంపిణీని పూర్తి చేయాలని సిఎం జగన్ ఆదేశించినా నెల రోజుల్లో 45 వేల మందికి పట్టాలు పంపిణీ చేశారు. గతనెల 26న పట్టాల పంపిణీకి ముందే రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. ఈమేరకు 47 వేల ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇళ్ల నిర్మాణంపై హడావుడి చేసింది. జిల్లా అధికారులను పరుగులుపెట్టించింది. తీరా వారం క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి తాఖీదు అందింది. స్థలాల పంపిణీపై కోర్టుల్లో కేసులు ఉన్నందున ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వలేమని, ఇవి తేలిన తర్వాత ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోగా ఇళ్ల నిర్మాణం ప్రారంభమైతేనే నిధులు ఇవ్వగలమని పేర్కొంది. వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం జరపాలని ప్రయత్నించినా చివరి దశలో కార్యక్రమం మొత్తం వాయిదా పడింది. సిఎం జగన్ ఈనెల 8న రాజధాని ప్రాంతానికి రావాల్సి ఉన్నా ఆయన పర్యటనలో ఈ అంశం చోటుచేసుకోలేదు. దీంతో ఇళ్ల నిర్మాణం ఇప్పట్లో లేనట్టేనని అధికారులు భావిస్తున్నారు. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌తోపాటు గృహ నిర్మాణాలకు కేటాయించిన ఎస్-3 జోన్లోని భూముల్లో కూడా పేదలకు ఇళ స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం మొత్తం 25 లేవుట్లను ఏర్పాటు చేసింది. మొత్తం 50,793 మందికి పట్టాల పంపిణీ చేయాలని నిర్ణయించింది. వీటిలో 90 శాతం మందికి పట్టాలు ఇచ్చింది. మిగతా వారికి ఇంకా (మిగతా 6లో)

ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ

నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం నగరంలో పర్యటించారు. జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ పడొద్దని పేర్కొన్నారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న పనుల్లో భాగంగా వేసిన టైల్స్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 17వ డివిజన్ నేతాజీ బ్రిడ్జి వద్ద సాయిబాబా గుడి సమీపంలో మట్టిని తొలగించి అక్కడ అందమైన రకరకాల పూలు, ఆకర్షణీయమైన మొక్కలతో గ్రీనరీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఇ. రామ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.



ఎయిర్‌పోర్టు కారిడార్ పనులను పరిశీలిస్తున్న విఎంసి కమిషనర్ దినకర్



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు డాక్టర్ అంజుబాల

ఎస్సీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు డాక్టర్ అంజుబాల

ప్రజాశక్తి - విజయవాడ : ఎస్సిలకు బ్యాంకుల ద్వారా పూర్తి స్థాయిలో రుణాలు మంజూరు చేయించి పరిశ్రమల స్థాపన ద్వారా వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు డా.అంజుబాల అన్నారు. రుణాల మంజూరుపై త్వరలో సమావేశం నిర్వహించి చర్చిస్తామని చెప్పారు. ఎన్‌టిఆర్ జిల్లాలో షెడ్యూల్ కులాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరును గురువారం ఆమె సమీక్షించారు. నగరంలోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆమె సమావేశ నిర్వహించి మాట్లాడుతూ ప్రధాన మంత్రి మతృ వంద యోజన, జననీ సురక్ష యోజన, జననీ శిశు సురక్ష, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాల అమలును సమీక్షించారు. పేదలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం అత్యత్భుతమన్నారు. ఈ విధానాన్ని ఆలోచన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అంజు బాల ప్రత్యేక అభినందించారు. జగనన్న వసతి దీవెన, జగనన్న విద్య దీవెన పథకాల ద్వారా షెడ్యూల్ కులాలకు ఆర్థిక చేయూతను అందించి ఉన్నత స్థాయిలో ఉండేలా ప్రత్యేకంగా పథకాలను రూపొందిచడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముద్ర యోజన, స్టాండప్ ఇండియా (మిగతా 6లో)

ఇళ్ల రిజిస్ట్రేషన్లలో ఆటంకాలు లేకుండా చర్యలు

విఎంసి కమిషనర్ స్వప్నిల్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : పేదలకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల రిజిస్ట్రేషన్లలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వాంబేకాలనీలో 3,373 ఇళ్లు, న్యూరాజరాజేశ్వరీపేటలో 2,939 ఇళ్లు, పాయకాపురం, ఊర్మిళానగర్, కె.ఎల్.రావు నగర్లలో 898 ఇళు ...మొత్తం 7,210 ఇళ్లను ప్రభుత్వం పేదలకు కేటాయించినందున వాటి రిజిస్ట్రేషన్లలో లోపాలు లేకుండా చూడాలని అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కొత్త భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాంబే పథకం గహాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద కేటాయించిన గహాల రిజిస్ట్రేషన్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి చెల్లించాల్సిన ఫీజుల వసూళ్ల కౌంటర్లను ఏర్పాటు చేశామని, తక్కువ కాలవ్యవధిలో ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరగాలని, అందుకు అవసరమైన అన్ని పత్రాలు ఉన్న వారికి ప్రత్యేకంగా టోకెన్లు జారీ చేసి, వారు ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు. ఇతర సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా అమృత్ జెడిని కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి. ప్రసాద్, డిప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా, మేనేజర్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి

ప్రజాశక్తి - భవానీపురం : నగరంలోని వైసిపి ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో గురువారం మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ నగర అధ్యక్షులు బొప్పన భవకుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలిమెట్ల శరత్, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, కార్పొరేటర్లు శిరంసెట్టి పూర్ణ, యలకల చలపతిరావు, ఇర్ఫాన్, కోటిరెడ్డి, అంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో



జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ తదితరులు బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వెన్నా శివశంకర్ 48వ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-వీరులపాడు : మండలం జుజ్జూరు గ్రామంలో సచివాలయం పరిధిలో నూతనంగా వచ్చిన 108 అంబులెన్స్‌ను నందిగామ డివిజనల్ అంబులెన్స్ ఇంచార్జ్ డి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ డివిజన్లో వత్సవాయి, జగ్గయ్యపేట, చందర్లపాడు, వీరులపాడు మండలా లకు గాను పాత అంబులెన్సులు మరమ్మతులు కారణంగాను వాటి స్థానంలో నూతన అంబులెన్సులు వచ్చాయన్నారు. స్థానిక నాయకులు రామవత్తు రాము పాల్గొన్నారు

అన్నాక్యాంటీన్లో అన్నదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ 367వ రోజు కొనసాగింది. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు సుమారు 722 మంది భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈమని చిట్టి, కొర్రకూటి సైదులు, తుమ్మల చైతన్య,షేక్ అక్బర్, రచ్చ శ్రీను, దెందుకూరి సురేష్, సూరా సతీష్, ప్రసాదపు మురళి, సర్వేపల్లి శ్రీనివాస్, ప్రసాద్, శ్రీకాకుళం హరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-సింగ్‌నగర్ :** స్థానిక కండ్రిక సుబ్బారెడ్డి స్కూల్ సెంటర్‌లో కేశినేని చిన్ని ఆధ్వర్యంలో నాయకులు బోండా ఉమా మహేశ్వరరావు ఆదేశానుసారం అన్నా క్యాంటీన్‌లో భోజనం ఏర్పాటు చేశారు. అన్నక్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీరుతుందన్నారు. రాష్ట్ర టిఎన్‌టిసి ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, 64 డివిజన్ ఇంచార్జ్ పలగాని శివ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమణ బాబు, మహిళా అధ్యక్షురాలు తేల భవాని, ఎస్కే బాబు పాల్గొన్నారు.

టిట్కో గృహాలపై సమీక్ష

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర టిడ్కో ఇళ్లపై జగ్గయ్యపేట పట్టణ, మండల స్థాయి బ్యాంక్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు ఉదయభాను మాట్లాడుతూ టిడ్కో లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కోరారు. సివిల్ స్కోర్ తక్కువ ఉన్న లబ్దిదారులకు కూడా రుణాలు మంజూరుకు వెసులుబాటు కల్పించాలని కోరారు. వైస్ చైర్ పర్సన్, తుమ్మల ప్రభాకర రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి


ప్రజాశక్తి - మైలవరం : మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి వేడుకలను గురువారం స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకష్ణ ప్రసాద్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ స్వరాజ్య ఉద్యమంతో, తదనంతరం జరిగిన దేశ పునర్మానంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ సామాజిక చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం జయంతి సందర్భంగా అనుమంచిపల్లి గ్రామంలో కేవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు జుజ్జువరపు వెంకటరావు, పెద్ద పొంగు లక్ష్మీనారాయణ జగజ్జివన్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరానికి జగత్ జీవన్ రామ్ ఆదర్శనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మాతంగి వెంకటేశ్వర్లు, ఆకారపు వీరయ్య, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** సమాజం లో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కషి చేసిన సంఘ సంస్కర్త, స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ అని జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో, కూనపరాజుపర్వ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, మద్దులపర్వ పాలకేంద్రంలో జగజ్జీవన్ రామ్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షులు బలగని తిరుపతి రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాయకులు వీరమళ్ళ సుధాకర్ ,వైస్సార్సీపీ నాయకులు రామినేని వీర స్వామి నాయుడు తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలువేసి ఘన నివాళులు అర్పించారు.**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కొండపల్లి బీ కాలనీ కూడలి వద్ద, ఇబ్రహీంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమతావాది డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 37వ వర్ధంతి కార్యక్రమం తెదేపా నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, కొండపల్లి పురపాలక అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చనుమోలు నారాయణరావు, కరిమికొండ శ్రీలక్ష్మి,బాడిశ అంజనాదేవి, చుట్టుకుదురు వాసు,మైల సైదులు, అమ్మాజీ, పులి అరుణ కుమారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్ పాల్గొన్నారు అలాగే సామాజిక రాజకీయ ఉద్యమాలను ఏకకాలంలో నడిపిన ఉద్యమకారులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఇబ్రహీంపట్నం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీమరాజు గుట్ట ఏరియాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-సింగ్‌నగర్ :** స్థానిక 60వ డివిజన్ బాంబే కాలనీ సి బ్లాక్ బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి. ఎమ్మార్పీఎస్ సెంటర్ ఇన్చార్జి నూకబోగు ఏసు మాదిగ, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు కంచి ధన శేఖర్. వామపక్ష నాయకులు కే రామరాజు. పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు 60వ డివిజన్ అధ్యక్షులు తోకల రమేష్, ఎమ్మార్పీఎస్ సెంట్రల్ నియోజకవర్గం కో ఇన్చార్జ్ చప్పిడి కాశీ మాదిగ, మైనంపాటి సుబ్బలక్ష్మి. బీసీ నాయకుడు సతీష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం అని మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు అన్నారు. గురువారం జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక తెదేపా నేతలతో కలిసి జగజీవన్ రామ్ విగ్రహానికి శ్రీరాం సుబ్బారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధా, కౌన్సిలర్లు నకిరికంటి వెంకటి, పేరం సైదేశ్వర రావు, గోట్టే నాగరాజు, ఇరి నరసింహారావు, తెదేపా నాయకులు మారేపల్లి సౌరి, కటికల అనిల్, కర్ల జోజి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని తిరువూరులో ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపి నాయకులు నిర్వహించారు. అయన చిత్ర పటానికి నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిభాయి, ఎంపిపి గద్ద ల భారతి లు పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈకార్యక్రమంలో ఎ ఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, కౌన్సిలర్లు పామర్తి శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి, మోదు గు ప్రసాద్, వైసిపి నాయకులు కాలసాని నాగేశ్వరరావు, కొలికపోగు చంటి, గత్తం నాగే శ్వరరావు, గాలిబ్ తదతరులు పాల్గొన్నారు. మధిర రోడ్డులోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి పట్టణ కమిటీ అధ్వర్యంలో అధ్యకు లు బొమ్మసాని మహేష్ నాయకుల, కర్యక ర్తలతో కలిసి పులమాలేసి నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి -నందిగామ :** బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి గురువారం నందిగామలో నిర్వహించారు నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య న్యాయవాది కన్నెగంటి జీవ రత్నం వేరువేరుగా నివాళులర్పించారు.



జగ్గయ్యపేటలో...



తిరువూరులో..

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల : ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం మోగులూరు, గని ఆత్కూరు గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు.. మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం యజ్ఞంలా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 10.86 లక్షల వినతులకు పరిష్కారం లభించిందన్నారు. ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే అప్పటికప్పుడే.. అక్కడికక్కడే పరిష్కరించేలా గ్రామ, వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష తో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, పాటిబండ్ల హరి జగన్నాథరావు, కో ఆప్షన్ సభ్యులు జానీ పాషా, చింతా రవీంద్ర, గ్రామ సర్పంచ్ షేక్ మొహిద్దీన్ బీ, ఆవుల సామ్రాజ్యం , ఎంపిడిఓ కె బాల శంకరరావు తదితరులు పాల్గొన్నారు .. **ప్రజాశక్తి-వీరులపాడు :** జయంతి -వీరులపాడు గ్రామాల్లో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రజలకు ధృవపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు చేరాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, గ్రామ సర్పంచులు మారపాక మహాలక్ష్మి, కనమాల సురేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఇబ్రహీం పట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ సచివాలయం-3లో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు, కొండపల్లి టౌన్ పార్టీ ప్రెసిడెంట్ మిక్కిలి శరభయ్య, వైస్ చైర్ పర్సన్ అభ్యర్థి బాడిశ నాగరాజ కుమారి, కౌన్సిలర్లు మండే చంద్రశేఖర్ బాబు, అడపా వెంకయ్య నాయుడు, మొగిలి దయాసాగర్, మోటూరి సుధీర్, మామిళ్ళపల్లి ఆనంద్, వాలంటీర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం :** మండలంలోని తోలుకోడు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఓబుల్ రెడ్డి, దుర్గారెడ్డి, ఏం సి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జగన్ అన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పరిపాలనను తీసుకొచ్చి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 796 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ గంగాధర్‌రావు, ఎంపిటిసి మాధు రామారావు, ఉపసర్పంచ్ ఇంకొల్లు సంటి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపు తడుతున్న ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 11వ సచివాలయం (23, 24 వార్డులు) 3వ సచివాలయం (3, 4 వార్డులు), అలాగే గండ్రాయి గ్రామంలో జరిగిన ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. 11వ సచివాలయం పరిధిలో 1065 గహాల లబ్ధిదారులకు నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 3 కోట్ల 90 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని అన్నారు. అదేవిధంగా 3 సచివాలయం పరిధిలో 1144 గహాల లబ్ధిదారులకు నాలుగేళ్లలో 6 కోట్ల 90 లక్షల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందిందని తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...



కంచికచర్లలో...

'ఉపాధి' పని దినాల కల్పనలో కృష్ణాజిల్లాకు రెండో స్థానం

● కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి సచివాలయం నుండి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రి సర్వే, స్పందన గ్రీవెన్స్ సంబంధించి జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కారం, పీఎం కిసాన్ ఈ కేవైసీ ఆదంటికేషన్, కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల జారీ, ఉపాధి హామీ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కలెక్టరేట్ నుండి వీసీలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించిన అంశాలకు సంబంధించి జిల్లా ప్రగతి కలెక్టర్ వివరించారు. రి సర్వే ప్రగతికి సంబంధించి రెండోదశలో జిల్లాలో 62 గ్రామాలు లక్ష్యం కాగా, 62 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి, 37 గ్రామాల్లో విలేజ్ సర్వేయర్ లాగిన్ లో డేటా ఎంట్రీ పూర్తి, 25 గ్రామాల్లో తాసిల్దార్ లాగిన్ లో డేటా ఎంట్రీ పూర్తి, 19 గ్రామాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి అయిందని తెలిపారు. స్పందన గ్రీవెన్స్ జగనన్నకు చెబుదాం కాల్ సెంటర్కు జిల్లాలో రెవెన్యూ మ్యాటర్స్ కు సంబంధించినవి ఇప్పటివరకు 451కాల్స్ వచ్చాయని, వీటిల్లో 213 పరిష్కరించగా, 227 పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని, 11 రీఓపెన్ కాగా 6 పరిష్కరించామన్నారు. వ్యవసాయానికి సంబంధించి పీఎం కిసాన్ ఈ కేవైసీ ఆదెంటికేషన్ జిల్లాలో లక్ష 30 వేల మందికి ఈకేవైసీ లక్ష్యానికి గాను 1,08,990 మంది రైతులకు ఈ కేవైసీ పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు పంట రుణాలు అందించేందుకు గాను జిల్లాలో 52,570 మంది రైతులకు సిసిఆర్సి కార్డుల జారి లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 37, 027 మందికి సిసిఆర్సి కార్డులు జారీ జారీ చేయడం జరిగిందని, జూలైలోగా నూరు శాతం పూర్తి చేస్తామన్నారు. కిసాన్ డ్రోన్ పైలెట్ శిక్షణ జిల్లా లక్ష్యం 20 కాగా, ముగ్గురికి డ్రోన్ పైలట్ శిక్షణ ఇప్పించగా మరో 6 మంది రైతులకు శిక్షణ ఇచ్చుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో ఈ ఏడాది 70 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యం కాగా 56.41 లక్షల పని దినాలు కల్పించి 97.69 శాతం లక్ష్యం సాధించి రాష్ట్రంలో రెండో స్థానంలో ఉన్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డిసిఓ ఫణికుమార్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ దివాకర్, తదితరులు పాల్గొన్నారు.




వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు



ప్రజాశక్తి- పెడన : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, అడిషనల్ ఎస్పీ శ్రీహరి బాబు ఆధ్వర్యంలో ఎస్ఇబి డివిజనల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పెడన మండలంలోని ఈదు ముడి, మడక గ్రామాల్లో నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. నాటు సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 36 లీటర్లనాటు సారా, నాటు సారా తయారీకి వినియోగించు 500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశారు. వారిపై కేసులు నమోదుచేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి నాటుసారా తయారీ లేదా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కోటేశ్వరరావుకు ఉత్తమ రైతు పురస్కారం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని పాగోలు శివారు లంకతోటకు చెందిన రైతు కుందేటి కోటేశ్వరరావు ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నారు. విజయవాడలో కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన రైతు దినోత్సవం, వైఎస్ఆర్ జయంతి వేడుకలో కోటేశ్వరరావు గురు వారం సన్మానం అందుకున్నారు.రాష్ట్ర మంత్రి జోగి రమేష్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఉదయభాను, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు కోటేశ్వరరావును ఘనంగా సన్మానం చేశారు.ఉమ్మడి కష్ణాజిల్లా ఉత్తమ రైతు పురస్కారం, రూ.10వేలు నగదు బహుమతి అందుకున్నారు.

మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-పెదపారుపూడి : మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పెదపారుపూడి మండల ఎంఈఓ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపె వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 9, 10 తరగతి విద్యార్థులకు వంట చేయడానికి మ్యాన్‌పవర్ కేటాయించకుండా ఎనిమిదో తరగతి వరకు ఉన్నటువంటి హాజరు ప్రకారం ఇద్దరు మాత్రమే వంట చేయాలని ఇటీవల ప్రభుత్వం జీవని విడుదల చేసిందన్నారు. వాస్తవానికి 9 10 తరగతి విద్యార్థులను పరిగణలో తీసుకుంటే 130 పైచిలుకు విద్యార్థుల సంఖ్య ఉంటుందని, అంతమందికి ఇద్దరు కార్మికులు వంట చేయడం చాలా ఇబ్బందితో కూడుకున్న పని అన్నారు. కాబట్టి పరిస్థితిని అర్థం చేసుకొని అదనంగా ఇంకొక హెల్పర్ ను నియమించుకోవడానికి అనుమతించాలని ఎంఈఒను కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం మండల కార్యదర్శి జవాతి విజయ, వర్జినీ బాయ్, రవణమ్మ, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి మరియు సిఐటియు కార్యదర్శి అనూష. పామర్రు డివిజన్ కార్యదర్శి ఒ. గంగాధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అరుణాచలం గిరి ప్రదక్షిణ బస్సు యాత్రను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అరుణాచలం గిరి ప్రదక్షణ కోసం ఆమనగడ్డ ఆర్టీసీ డిపో నుండి నడపబడుతున్న బస్సు సౌకర్యాన్ని దివిసీమలోని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ బస్సు ప్రతి పౌర్ణమికి నడపబడుతుందని, రేపల్లె, భట్టిప్రోలు, చెరుకుపల్లి, చందోలు, బాపట్ల మీదుగా అరుణాచలం వెళుతుందన్నారు. జులై 30వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు అవనిగడ్డ నుండి రేపల్లె మీదుగా చీరాల, కాణిపాకం, సిరిపురం మీదుగా అరుణాచలం వెళుతుందన్నారు. అనంతరం కంచి విష్ణు, కంచి కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి, తిరుత్తడి, అర్ధవీడు, శ్రీకాళహస్తి నుండి అవనిగడ్డకు చేరుకుంటుందని చెప్పారు. ఈ స్పెషల్ బస్సు రిజర్వేషన్ ఓపెన్ చేశారని, అందువల్ల రిజర్వేషన్ చేయించుకోవాలన్నారు. ఈ బస్సుకు టికెట్లు ఆన్లైన్ నందు గాని ఏటీపీ ఏజెంట్ల వద్దగానీ, రిజర్వేషన్ కౌంటర్ వద్ద రిజర్వేషన్ చేయించుకోవాలన్నారు. రాను పోను బస్సు చార్జీ రూమ్ 3000 వరకు ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని దివిసీమలోని భక్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డిఎం కోరారు.



విజయ డెయిరీని నిర్వీర్యం చేయడం తగదు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విజయ పాల డెయిరీని నిర్వీర్యం చేసి అమూల్‌లో విలీనం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం తగదని గుడివాడ నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జీ రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు పాలశీతల కేంద్రం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. విజయ డైరీ డైరెక్టర్ వల్లభనేని బాబురావు, కొడాలి రామరాజు పాల్గొన్నారు.

కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు



ఉయ్యూరులో...

ప్రజాశక్తి- ఉయ్యూరు : కుక్కలు, పిల్లులు వంటి పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ చేయించి వాటి ద్వారా శోకే వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవచ్చని ప్రభుత్వ పశు వైద్యశా ల డాక్టర్ రామ శేఖర్ అన్నారు. ప్రపంచ జూనోసిస్ డే పురస్క రించుకుని ఉయ్యూరు ప శువైద్యశాలలో గురువారం 320 పెంపుడు కుక్కలు, 20 పిల్లులకు యాంటీ రేబిస్ క్సిన్ ఉచితంగా వేశారు. ఈసందర్భంగా స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వి ద్యార్థులకు జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసిస్ డే నిర్వహిస్తున్నారని, ఆధునిక సమాజంలో ప్రతి ఇం టిలో పెంపుడు జంతువులు కన్పిస్తున్నాయని వాటి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా లే కుంటే మన ప్రాణాలకు ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారన్నారు. శివాలయం చైర్మన్ కుటుంబరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** జోనోసిస్ డే సందర్భంగా లయన్స్ క్లబ్స్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో పెంపుడు కుక్కల కు ఉచిత యాంటీ రాబిస్ టీకాల శిబిరాన్ని పశువుల ఆసుపత్రి వద్ద గురువారం నిర్వహించారు. ఈ. శిబిరాన్ని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ ప్రసాద్ లు ప్రారంభించారు. కాగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఎం ఎస్ ఏ దివాకర్ శునకాలకు వ్యాక్సిన్ వేసి వ్యాక్సినేషన్ ప్రారంభించారు. ఈ శిబిరానికి లైన్స్ సీనియర్ సభ్యులు పెంటపాటి చిట్టిబాబు సహకారం అందించారు. క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, కార్యదర్శి చలసాని శ్రీధర్, ట్రెజరర్ మే రుగు పెరుమాళ్ళు, పోలవరపు వెంకటరావు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' ధృవపత్రాల అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నాలుగు ఐదు వార్డులకు సంబంధించి ఉయ్యూరు పట్టణంలో కుల ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. అర్హులైన వారందరూ సంబంధిత ధ్రువీకరణ పత్రాలు ప్రత్యేక జగనన్న సురక్ష పథకం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వల్లభ నేని సత్యనారాయణ వైస్ చైర్మన్లు షోలే సురేష్ బాబు అర్షతున్నిసా బేగం నగర పంచాయతీ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు జంపాల కొండలరావు ఐదో వార్డ్ కౌన్సిలర్ పరిమి సలోమి సంతోషి వైయస్సార్సిపి ఐదో వార్డ్ ఇంచార్జి దిరిశం జ్యోతిర్మయి మెప్మా, వార్డుల వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండంలోని వెంట్రప్రగడ రెండవ సచివాలయంలో గ్రామ వాలంటీర్ల ద్వారా అర్జీ పెట్టుకున్న వ్యక్తులకు 290 ధ్రువపత్రాలను గుడివాడ ఆర్డీవో పి. పద్మావతి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ చేతుల మీదుగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వి. నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి పాల్గొన్నారు. అనంతరం వెంట్రప్రగడ శివారు పులవర్తి గూడెంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వైసీపీ సీనియర్ నాయకుడు చీకుర్తి వరప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. **పెనమలూరు :** కంకిపాడు మండలం తెన్నేరు సచివాలయంలో జగనన్న సురక్షా శిబిరం గురువారం నిర్వహించారు. తెన్నేరు, మారేడుమాక గ్రామాల ప్రజలకు ఎంపీపీ ఎన్. రాజ్యలక్ష్మి ఎంపీటీసీ సభ్యుడు, సర్పంచ్ జి.ఏలిషా, తహశీల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తెన్నేరులో సుమారు 590 మంది వివిధ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



ఉయ్యూరులో...



పెదపారుపూడిలో...



తెన్నేరులో...

ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నందిగామ జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించలేమంటూ ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులును పాఠ్యపుస్తకాలు కొనుక్కోవాలంటూ విద్యాశాఖ ఆదేశించడాన్నీ ఖండించారు. గత మూడు సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం లేదన్నారు. పాఠ్యపుస్తకాలు అందించకపోతే ఇంటర్ విద్యార్థులు ఏరకంగా చదువుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నామంటూ గొప్ప మాటలు చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు సంబంధించిన మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించకపోగా, విద్యార్థులు ఫీజులు ద్వారా కట్టిన ఇంటర్ విద్యామండలి నిధులు మొత్తం నాడు-నేడు పథకానికి దారి మళ్లించడం సరికాదని అన్నారు. వెంటనే ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించి ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాలని, అదేవిధంగా జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, జూనియర్ కళాశాలలో అధ్యాపక పోస్టులు ఖాళీ ఉండటంతో ఆ సబ్జెక్టు బోధించే అధ్యాపకులు లేక విద్యార్థులు ఫెయిల్ అవుతున్న పరిస్థితి నెలకొందని వెంటనే అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని,డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యచరణతో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కె కాజ, వెంకటేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.




మిషన్ వాత్సల్యపై అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: మిషన్ వాత్సల్య పథకం డెవలప్మెంట్ గోల్స్‌తో ముడిపడి ఉంటుందని, పిల్లల రక్షణ ప్రాధాన్యతలను సాధించడానికి ఇదొక చక్కటి ప్రణాళికని రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు డాక్టర్ జె రాజేంద్రప్రసాద్ అన్నారు. తిరు వూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం మిషన్ వాత్సల్య పథకంపై స్థానిక షాధి ఖానలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు జరిగంది. ముఖ్యవక్తగా హాజరైన రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బాలల న్యాయ సంరక్షణ, రక్షణ వ్యవస్థను బలోపేతం చేయ డంతో పాటు బాలల హక్కులు, అవగాహనపై పిల్లలను వదిలేయవద్దు అనే నినాదంతో ఈ పథకం పనిచేస్తుందన్నారు. పథకం గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే భారతదేశంలోని ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన సంతోషకరమైన హాల్యాన్ని అందించడమే ముఖ్య ఉద్దేశమ న్నారు.మహిళా, శిశు సంక్షేమ అభివద్ధి మం త్రిత్వ శాఖ ఎటువంటి ఆదరణలేని అభాగ్య లుగా మిగిలిన పిల్లలకు చేయుతను ఇచ్చేందు కు కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య పేరుతో సరికొత్త పథకాన్ని అమలులోకి తెచ్చిందని ఈపథకం ద్వారా 18 సంలోపు బాల బాలికలకు ఆర్థిక చేయుతనివ్వనున్నట్లు అయన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో సత్యవతి, సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తిరుపతమ్మకు ఆషాడం సారె

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు వాల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి ఆషాడ మాసం సందర్భంగా సారె ఘనంగా సమర్పించారు. అలాగే తెలంగాణ రాష్ట్రం హుజూర్ నగర్ కు చెందిన శ్రీ దుర్గా శివ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో కూడా అమ్మవారికి గురువారం ఆషాఢ సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నకేశవరావు, తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, తిరుమలగిరి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం కే టి ఎన్ వర ప్రసాద్‌రావు, సేవా సమితి చైర్మన్ ఉమామహేశ్వరరావు, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





రైల్వే ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-విజయవాడ: బ్రిటీషు కాలం నాటి చట్టాలను అమలు చేస్తూ ఇష్టారాజ్యంగా పని భారం పెంచడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులను తొలగింపుకు నిరసనగా ఆల్ ఇండియా పిలుపు మేరకు విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైల్వే ఉద్యోగులు నిరసన తెలిపారు. దేశంలోని ఆగ్రా రైల్వే డివిజన్‌లో తెలియకుండానే నిద్రించారనే నెపంతో అన్యాయంగా ఇద్దరు ఉద్యోగులను తొలగించడంతో పాటు అదనపు పని భారాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (వాల్తేర్ డివిజన్, ఈస్ట్ కోస్ట్ రైల్వే) పిలుపు మేరకు గురువారం బ్లాక్‌డే సందర్భంగా విజయవాడ డివిజన్ పరిధిలోని విజయవాడ రాజమండ్రి, బిట్రగుంట రైల్వే స్టేషన్లలో పెద్ద ఎత్తున ఉద్యోగులు నిరసన తెలిపారు. కేంద్ర రైల్వే శాఖ అనుసరిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఉద్యోగులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డివిజన్ సెక్రటరీ కె రామకృష్ణ మాట్లాడుతూ...కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రేల్వే శాఖలో బ్రిటీషు కాలం నాటి 14/2 వంటి నల్ల చట్టాలను అమలు చేస్తూ ఉద్యోగులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా పని భారం తగ్గించడంతో పాటు బ్రిటీషుకాలం నాటి చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు ఎం వెంకటేశన్, సహాయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ

ఈ నెల తొమ్మిదో తేదీన గుంటూరులో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మూలయంసింగ్ యాదవ్ విగ్రహావిష్కరణ జరుగుతుందని నందిగామ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు పట్టా పంచల రామారావు తెలిపారు. ఈ మేరకు గురువారం నందిగామలో విగ్రహావిష్కరణ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావుయాదవ్, నందిగామ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు పటాపంచల రామారావు, ఆల రామారావు, యరగొర్ల రామారావు, దుద్దుకూరి వెంకటకృష్ణ, మర్రి ప్రభాకర్, వెంకయ్య, గంగరాజు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



ఒత్తిడిని అధిగమించాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రతిఒక్కరూ నిత్యం జరిగే పనుల్లో ఒత్తిడి పెంచుకోకుండా ప్రశాతంగా ఉండటం ద్వారా మనకు ఎటువంటి ఇబ్బందులు కలుగవని, కాని నిత్య జీవితంలో ఒత్తిడి భాగమైందని జాగ్రత్తలు అవసరమని బేయర్స్ కన్స్యూమర్ హెల్త్ ఇండియా కంట్రీ హెడ్ సందీప్ వర్మ అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో మానసిక ఒత్తిడి అనే అంశంపై ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదికలో తీవ్ర మైన ఒత్తిడి కారణంగా తలనొప్పితో బాధపడుతున్నారని అన్నారు. కోవిడ్ మహమ్మారి తరువాత ప్రతి ఒక్కరిలోనూ ఒత్తిడి స్థాయిలో పెరిగాయన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు మానసిక వత్తిడి పెరుగుతుందన్నారు. కాబటివ్ట ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని ఒత్తిడి తగ్గించుకోవాలని కోరారు.

ప్రభుత్వాస్పత్రిలో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టును నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్, ఏసీపీ జనార్ధన్ నాయుడుతో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు లేదా రాత్రి సమయంలో ఎమర్జెన్సీ కేసులు ఆసుపత్రికి వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఆసుపత్రిలో ఎప్పుడు పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండటం వలన ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆసుపత్రి వార్డులను, ఆపరేషన్ థియేటర్లను సందర్శించిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వైద్యులకు పలు సూచనలు చేశారు . ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై, సదుపాయాలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో సిఐ లు హనీష్, నాగేంద్ర కుమార్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, సూపర్డెంట్ కే సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కిరణ్, యాకుబ్ అలీ(కట్టప్ప), కో ఆప్షన్ షేక్ జాఫర్, గద్దె రమేష్, ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు షేక్ దుబాయ్ కరీముల్లా, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.



నిడమానూరులో జగనన్న సురక్ష

ప్రజాశక్తి-విజయవాడరూరల్

విజయవాడ రూరల్ పరిధిలోని నిడమానూరు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్, సర్పంచ్ శీలం రంగారావు, జడ్పిటిసి సభ్యులు సువర్ణ రాజు, పిఎసిఎస్ చైర్మన్ బొప్పన కృష్ణ, జాహ్నవిరెడ్డి , పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌నాథ్ పాల్గొన్నారు.

విద్యా విజన్లో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ముందంజ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

విద్యా విజన్‌కు అనుగుణంగా ఎన్ఈపీ 2020 అమలులో నగరంలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ముందంజలో ఉందని సంస్థ డైరెక్టర్ డాక్టర్ రమేష్ శ్రీ కొండ తెలిపారు. రింగురోడ్డు వద్ద గల స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యా విధానానికి అనుగుణంగా స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ సంస్థ విద్యా పద్దతులలో మార్పులు చేస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతన, పరిశోధన అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగతంగా ఇంటర్ డిసిప్లినరీ ఎడ్యుకేషన్ తీసుకురావడంతో పాటుగా ఎగ్జిట్ అండ్ రీ ఎంట్రీకి అనుమతించడం, క్రెడిట్ ట్రాన్స్‌ఫర్, క్రెడిట్ ఎక్సేంజ్ కోర్సులను ప్రవేశపెట్టిందన్నారను. డిజిటల్ ఎనేబుల్మెంట్ వంటి కోర్సులను కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా డిప్లమా సర్టిఫికెట్లతో లేటరల్ ఎగ్జిట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా పీజీ అభ్యర్థులందరూ ఏడాది చదువు తరువాత నిలిపివేస్తే వారికి పీజీ డిప్లమా సర్టిఫికెట్లు ఇవ్వాలని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ విజయవాడ నిర్ణయించిందన్నారు. ఇందులో భాగా బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో మూడు సంవత్సరాలు, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ రెండు సంవత్సరాలు పూర్తిచేసిన యూజీ అభ్యర్థులందరికీ యూజీ డిప్లమా సర్టిఫికెట్లను ప్రవేశపెట్టిందన్నారు. ఇది క్యాంపస్‌లో గడిపే సమయానికి విలువ ఇస్తుందన్నారు. విద్యార్థులను పరిశోధన పట్ల ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో వివిధ సంస్థలతో భాగస్వామ్యం ఏర్పాటుచేసుకోవడం ద్వారా పరిశోధనకు పెద్ద పీట వేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా మార్పులు చేసి విద్యార్థులకు వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా కోర్సుల రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు.




జగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి


ప్రజాశక్తి-యంత్రాంగం

భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

కలెక్టరేట్ (కృష్ణా) : బాబు జగ్జీవన్‌రామ్ రాజకీయ నాయకుడిగా దేశ గౌరవాన్ని పెంచడమే కాకుండా దళితుల అభ్యున్నతికి అపూర్వమైన కృషి చేశారని కార్పొరేటర్, ఎస్‌సి సెల్ నగర మహిళ అధ్యక్షురాలు దేవరపల్లి అనిత అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గుప్తా సెంటర్లో బాబు జగ్జీవన్ రామ్ 37 వ వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడారు. కార్పొరేటర్లు సమతా కీర్తి , రాళ్ల కొట్టు రాము ,పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, మాజీ జడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, పిప్పళ్ల కాంతారావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు నలిగిలి వసంత మాట్లాడారు. బచ్చుల బోస్, కార్పొరేటర్ సుధాకర్, పి.వి. ఫణి కుమార్, బొడ్డు శ్రీను, బొమ్మిడి శ్రీరాములు, లింగం విజయ్, కుంభ రవికిరణ్, లలిత రాజు, గోకుల్ శివ, చిన్నం శివనాగేశ్వరరావు, నారగాని కృష్ణ, చిన్ని, బాషా, భూపతి త్రిపుర, శ్రీదేవి, లంకె హరి, కోడలి మోషే పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండల కేంద్రమైన పమిడిముక్కలలోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణాపురం, మేడూరు, ముతరాసిపాలెం, బొడ్డువానిగూడెంలో కొల్లూరు బాబ్జి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, మారపాక మహేష్ ముళ్ళపూడి నాగార్జున, పాతూరు చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక గుడ్‌మెన్‌పేటలోనివిగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు విక్టర్ పాల్, వసంతవాడ దుర్గారావు, వడ్డాది నాగరాజు, పంచకర్ల వెంకట్, చాట్ల అజయ్‌లతో కలసి సిఐ తులసీధర్, కంచర్ల సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు గంధం, సైమన్‌బాబు, వేల్పుల నాగబాబు, కొడాలి బాబు, వేశపోగు సుందరయ్య, అత్తాటి సాల్మన్, ఎం.ఏలీశా, పసాలాది శేఖర్, సురేఖ, పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వాసే మురళీ, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, పొట్లూరి కృష్ణారావు, మద్దాల ఇసాక్, కంచర్ల సుధాకార్, కర్రే వెంకటగిరి, పరిశపోగు పోలయ్య, అందంకి కమల్, కాటూరి శ్రీను కొడాలి మనోజు, ఏసేభు, కొర్రా మరిదాసు, దొండపాటి మహేష్, జుజ్జవరపు వీరబద్రరావు, ఐనంపూడి సురేష్, వెమండ నాని పాల్గొన్నారు. స్థానిక గుడ్‌మెన్‌పేటలోని జాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి, శరత్ థియేటర్‌లోని వైయస్‌ఆర్ పార్టీ కార్యాలయంలో ఎస్సీసెల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రేమల్లి నీలాకాంత్(పసి), మామిళ్ల ఏలీశా ఆధ్వర్యంలో పట్టణ అధ్యకుడు గొర్ల శ్రీను, జిల్లా యువజన అధ్యక్షులు మెరుగుమాల కాళీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు విక్టర్ పాలు, ఏలేటి విలియంజోషి, వెంపటి సైమన్, మామిళ్ళ రాజేష్, పసాలాది శేఖర్, తుళ్ళూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు వెనిగండ్ల పౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము (ఎన్ఆర్ఐ) ఆధ్వర్యలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బైపాస్-రోడుడలోని వెనిగండ్ల కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సర్పంచ్ కైలా సుబ్బారావు, తంగిరాల మోహనదాసు, డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), నిమ్మగడ్డ సాయి నివాళు లర్పించారు. గడ్డం ప్రకాష్‌దాసు, నాయకులు పాల్గొన్నారు. జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) ఆధ్వర్యలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గుడ్‌మెన్‌పేటలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నాయకులు నూనే అయ్యప్ప, షేక్ మీరాషరీఫ్, గంటా అంజీ, దివిలి సురేష్, పందిళ్ళ శ్రీను, చరణ్‌తేజ పాల్గొన్నారు. **అవనిగడ్డ :** వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద చిత్రపటానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్‌ఛార్జి కడవకొల్లు నరసింహారావు నివాళులర్పించారు. ఎనిమిదో వార్డు వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు తోట గణేష్, లంకమ్మ ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, గ్రామ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, రాధా రంగా మిత్రమండలి దివి యూనిట్ అధ్యక్షులు రాజనాల మాణిక్యాలరావు, నాయకులు అన్నపురెడ్డి వెంకటస్వామి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి సామర్ల రాముడు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చిత్రపటానికి టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, లుక్కా పిచ్చయ్య, ఘంటసాల రాజమోహనరావు, మండలి రామ్మోహనరావు, రాజేంద్రరావు, లింగం బాబూరావు, గుంటూరు వినయ్, తండు గంగాధర్, దాసినేని శ్రీనివాసరావు, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, కోరాకుల ప్రసాద్, బర్మా శ్రీనివాసరావు, కోనపరెడ్డి చంద్రశేఖర్, యలవర్తి చిన్న, మెగావత్ గోపి, గుగ్గిలం శ్యాం కుమార్, రేపల్లె అంకినీడు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పెదపారుపూడి మండలంలోని అన్ని గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వెంట్రప్రగడ శివారు పులవర్తి గూడెంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ఆ పార్టీ లీగల్ విభాగం అధ్యక్షుడు గొరిపర్తి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు (గన్నవరం) :** ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామ సచివాలయంలో ఎంపిపి వి. సరోజినీ, ఎంపిడిఒ జి.ఎస్ వి శేషగిరిరావు మాట్లాడారు. సర్పంచ్ కె.జ్యోతి, వార్డు సభ్యులు వలి, పంచాయతీ కార్యదర్శి జి.అప్పారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** ఉయ్యూరు పట్టణ, మండల పరిధి గ్రామాల్లో జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ కార్యాలయ 5వ వార్డు, ఆకునూరు, కడవకొల్లు తదితర గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు కుటుంబరావు, పట్టణ అధ్యక్షుడు గుర్నాధరావు, కౌన్సిలర్ పరిమి సలోమి సంతోషి, మాజీ చైర్మన్ పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, పార్టీ నాయకులు జయదేవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. నగర పంచాయతీ చైర్మన్ సత్యనారాయణ, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. **మొవ్వ :** మండలంలోని కాజ శివారు మందపాలెం దళితవాడలో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ నివాళు లర్పించారు. గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఉప సర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యురాలు రాయవరపు సరోజిని, శీలంచంటి, వేల్పుల వెంకయ్య, కొడాలి నాగరాజు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. చినముత్తేవి, మంత్రి పాలెం, మొవ్వ జేజేనగర్, పెద ముత్తేవి, కోసూరు, గూడపాడు, కుంపటివానిగూడెం భట్ల పెనుమర్రు తదితర ప్రాంతాలలోని విగ్రహాల వద్ద ఆయా గ్రామ వాసులు నివాళులర్పించారు. **చల్లపల్లి :** చల్లపల్లి గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కే.గోపాలకష్ణ, ఎంపీడీఓ సిహెచ్.రాట్నాలు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి నివాళులర్పించారు. ఈఓ పేర్ని మాధవేంద్రరావు, జూనియర్ అసిస్టెంట్లు అనిత, లోహిత, సిబ్బంది పాల్గొన్నారు.



పమిడిముక్కల మండలంలో



పెదపారుపూడి మండలంలో



ఘంటసాల మండలంలో

చెరువు భూముల పరిరక్షణకు కృషి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లి గ్రామం పరిధిలోని పులి కుంటను గురువారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి పరిశీలించారు. పులి కుంట భూములు ఆక్రమణకు గురైనట్లుగా వచ్చిన ప్రచారంపై ఎమ్మెల్యే స్పందించారు. రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి పులికుంట చెరువు భూములను చూశారు. ఏమైనా ఆక్రమణలకు గురి అయ్యాయా అని రైతులను ప్రశ్నించగా అలాంటిదేమీ లేదని వారు చెప్పారు. కొంతమంది రైతులు చెరువు భూములు పంటలు పండించుకుంటున్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ పులికుంట చెరువును కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదరు భూమిలో నాలుగు ఎకరాలు దురాక్రమణకు గురైనట్లుగా వస్తున్న ప్రచారంలో వాస్తవాలను గమనించాలని పేర్కొన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో రైతులతో సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారన్నారు. పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, సర్పంచ్ లక్ష్మి మౌనిక, గ్రామ పెద్దలు పొట్లూరి బసవరావు పాల్గొన్నారు.



కేసరపల్లిలో మాట్లాడుతున్న డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

జనం కోసం జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని వసుమట్ల గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోటగిరి లంక, వసుమట్ల గ్రామ ప్రజలను కలిసి వైసిపి ప్రభుత్వ విధానాలపై వివరించారు. వైసిపిని దించి జనసేనను ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగడుతూ పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వదించాల్సిందిగా కోరారు. పట్టణ జనసేన అధ్యక్షులు రాజనాల వీరబాబు నేతృత్వం వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి బస్సు శ్రీహరి, భోగిరెడ్డి నాగేశ్వరరావు, అవనిగడ్డ పట్టణ ఉపాధ్యక్షులు అన్నపరెడ్డి ఏసుబాబు, గుగులోతు కిరణ్ నాయక్, ఆలమల్ల చందు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

గృహ నిర్మాణాల్లో కృష్ణాజిల్లా ఉత్తమ ప్రతిభ



హౌసింగ్ ఇన్‌ఛార్జ్ పిడి సూర్యనారాయణను అభినందిస్తున్న కలెక్టర్ పి.రాజబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గృహ నిర్మాణాల ప్రగతిలో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా ఉత్తమ ప్రతిభను కనబర్చిందని గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి పిడి జి.వి.సూర్యనారాయణ వెల్లడించారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 45వ హౌసింగ్ కార్పొరేషన్ దినోత్సవం సందర్భంగా జరిగిన ఉత్సవంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ, అజయ్ జైన్, ఎం.డి. లక్ష్మిషా చేతుల మీదుగా పిడి అవార్డు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో నిర్దేశించిన ఐదు లక్షల గృహాలను పూర్తి చేసే లక్ష్యాల్లో కృష్ణా జిల్లా 93 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో రెండో స్థానంలోనూ, కొద్ది కాలంలోనే బిలో బేస్మెంట్ లెవెల్ నుండి బేస్మెంట్ లెవెల్‌కి 15 వేల ఇళ్లను పూర్తిచేసిన సందర్భంగా అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజబాబు కృషితో పాటు జిల్లా హౌసింగ్ అధికారులు, సిబ్బంది, సమిష్టి కృషితోనే ఈ పురోగతి సాధ్యమైందని సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి అభినందనలు తెలిపారు.



దుర్గమ్మకు ఆషాఢ సారే సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్

విజయవాడ వాసవి షైన్ విజయం వారి ఆధ్వర్యంలో కనక దుర్గమ్మకు శుక్రవారం ఆషాఢ మాస సారె సమర్పించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావుకు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం మహామండపం 6వ అంతస్తులో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన దుర్గమ్మ ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్ధా రాంబాబు, నంబూరు రవి, బచ్చు మాధవి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, వాసవి షైన్ విజయం అధ్యక్షులు సాదు దుర్గ దేవి పాల్గొన్నారు.

45 డివిజన్లో అభివద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - భవానీపురం

45వ డివిజన్ పరిధిలని కబేలా ఫ్లైఓవర్ పక్కన గల గంగరాజు క్వారీలో రామాలయం వెనుక కొండ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు గురువారం వైసిపి డివిజన్ నాయకులు మైలవరపు కృష్ణ శంకుస్థాపన చేశారు. ఎంఎల్ఎ వెలంపల్లి సూచన మేరకు మంజూరైన రూ.10 లక్షలతో మ్యాన్ హోల్స్, మెట్లు, కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ముత్తా వాసు, బోర మల్లేశ్వర రెడ్డీ, నల్లం వాసు, ముత్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞలకే నిబంధనలు పరిమితం

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై ఉదాసీనత

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. పర్యావరణానికి హాని తలపెట్టే ఈ తరహా ప్లాస్టిక్ వాడకాన్ని రూపుమాపడం కేవలం ప్రతిజ్ఞలకే పరిమితం అవుతోంది. ఆచరణలో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల విక్రయంపై నిషేధం ఏడాదిన్నరగా కొనసాగుతున్నప్పటికీ విక్రయాలు, వినియోగాలు నేటికీ విజయవాడలో జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ ఏడాది జనవరి 26 నుంచి విజయవాడలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం కఠినతరం చేయాలని మరో సారి విఎంసి నిర్ణయించింది. నిబంధనలు మీరిన వారికి జరిమానాలు కూడా విధిస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ఒక్కో సర్కిల్‌కు ఒక్కోటి చొప్పున విఎంసి పరిధిలోని మూడు సర్కిల్స్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్‌కు మూడు ఎన్‌ఫోర్స్‌మెంట్ బందాలను ఏర్పాటు చేశారు. వీరితో పాటుగా రోజు వారీ తనిఖీలు నిర్వహించేందుకు, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ, వ్యాపారులు, తయారీ దారులు వినియోగించే ప్లాస్టిక్ మెటీరియల్‌ను స్వాధీనం చేసుకునేందుకు సచివాలయ స్థాయిలో 286 మినీ బందాలను కూడా ఏర్పాటు చేశారు. ప్రతి చిన్న వ్యాపారి వద్ద వీటి విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. అందులో భాగంగా డిసెంబర్ 2017లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధిస్తూ విఎంసి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

విఎంసి ఆరోగ్య విభాగం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి 40 మైక్రోమీటర్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. అయినా ఈ చర్యలేవీ ఫలితాలను ఇవ్వలేదు. కోవిడ్-19 తర్వాత నిషేధిత ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం బాగా పెరిగింది. మరోవైపు, ప్లాస్టిక్ వ్యాపారులు విఎంసి దాడులను తప్పించుకుంటూ రహస్యంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఒన్‌టౌన్‌ను అడ్డాగా చేసుకొని వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటున్నట్లు సమాచారం. గోడౌన్‌లలో నిల్వలు ఉంచుకొంటూ రహస్యంగా వ్యాపారులు ఆర్డర్ ప్రకారం ప్రతి రోజూ వీధి వ్యాపారుల ఇంటి చెంతనే ప్లాస్టిక్ సంచులను పంపిణీ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో విఎంసి మరో దఫా రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేసిన క్యారీ బ్యాగ్‌లు, కప్పులు, స్పూన్లు, స్ట్రాస్, బాటిళ్లవంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లపై నిషేధాన్ని జూలై నుండి తిరిగి ప్రారంభించినట్లు విఎంసి అధికారులు చెబుతున్నారు. నిబంధనల అమలు కోసం సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో మహిళా పోలీసులతో నాలుగు బందాలను ఏర్పాటు చేశారు. ప్రతి బందం వారానికి కనీసం రెండు దాడులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు చెబుతున్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల పర్యవేక్షణ



ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ స్మృతి వనం పనులను పరిశీలించారు. కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, అధికారులకు దిశానిర్దేశం చేస్తూ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.

మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం. 88/2019

బిట్వీన్
మైనేని శ్రీనివాసరావు ... వాది
మరియు
మేకా అపర్ణాదేవి మరియు ఒకరు ... ప్రతివాదులు
2వ ప్రతివాది / 2వ రెస్పాండెంట్ :
మేకా నవ్య, తండ్రి (లేటు) శివరామకృష్ణయ్య, హిందువు, నివాసం : నరసింహాపురం గ్రామం, కోడూరు మండలం.

పై నెంబరు దావాని మీపైన మరియు 1వ ప్రతివాదిపైన ప్రామిశరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు వాది దావా దాఖలు చేయగా శ్రీ కోర్టువారు నీకు దావా సమను మరియు ఐ.ఎ. నెం. 396/2019 నోటీసులు నిమిత్తం ది. 10-7-2023వ తేదీకి ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు దావా ఓ.యస్. నెం. 88/2019 మరియు ఐ.ఎ. నెం. 396/2019న ది. 10-7-2023వ తేదీన పై కోర్టువారి ఎదుట మీరుగాని, మీ న్యాయవాది ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపగలరు. లేనియెడల వాజ్యము మరియు ఐ.ఎ. నెం. 396/2019 మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది. ఈ పేపరు ప్రకటన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయటమైనది.

వాయిదా: 10-7-2023

ఇట్లు
ఇమ్మిడివెట్టి లక్ష్మీనారాయణ,
అడ్వకేట్,
అవనిగడ్డ - 521121.
సెల్ నెం : **99081 60589**

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

నా పేరు కొలసాని నాగేశ్వరమ్మ భర్త లక్ష్మయ్య మాది విశ్వనాథపల్లి గ్రామం. 2023 జూన్ 30వ తేదీన విశ్వనాథపల్లి గ్రామంలో మా ఇంటి వద్ద నుంచి పొలం కాగితాలు జిరాక్స్ నిమిత్తం కోడూరుకు తీసుకు వస్తుండగా మార్గంమధ్యలో కోడూరు మండలం విశ్వనాథ పల్లి గ్రామ రెవెన్యూ లోని R.s.No.292/1 య.1.76 ట్లులో య.0.70ట్లు మాగాణి భూమికి చెందిన 1791/1992 నంబరు గల ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఈ పొలం కాగితాలు దొరికిన వారు స్థానిక పోలీస్ స్టేషన్లో కానీ లేదా ఈ ఫోన్ నెంబర్ 9948884385 కు గాని సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
కొలసాని నాగేశ్వరమ్మ, కోడూరు మండలం,
అవనిగడ్డ నియోజకవర్గం, కృష్ణాజిల్లా.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 3వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
(II AJFCM) లో
ఓ.యస్.నెం. 383/2022

బిట్వీన్ :
Bank of Baroda, Rep. by its Branch Manager, Machilipatnam ... వాది
And
M/s Hari Hara General Stores, Rep. by its Proprietor, Tadikammila Gruha Lakshmi Narendra S/o Venkateswara Rao, R/o D.No. 25/538, Jagannadha puram, Machilipatnam. ...ప్రతివాది

పై నెంబరు దావాలో పైన తెలిపిన ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 11-07-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరఫు న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొన గలరు. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 11-7-2023

కొనకళ్ళ రాధాకృష్ణ,
వాది తరపున న్యాయవాది,
మచిలీపట్నం

మొదటి పేజీ తరువాయి



జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు డాక్టర్ అంజుబాలకు జ్ఞాపికను అందిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా తదితరులు

ఎస్‌సిలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

ద్వారా ఎస్‌సిలకు మంజూరు చేసిన రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ సంతృప్తికరంగా ఉందన్నారు. అధిక జనాభా కలిగిన విజయవాడలో శాంతి భద్రతలను అదుపులో ఉంచేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత మూడేళ్లుగా ఎటువంటి హత్యలు, నేరాలు నమోదుకాకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 22 లక్షల 18 వేల మంది జనాభా ఉన్నారని, వీరిలో 4 లక్షలపైగా ఎస్‌సిలు ఉన్నారని తెలిపారు. జనాభా పరంగా వీరి శాతం 21.47గా ఉందన్నారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో 933 మంది విద్యార్థులకు వసతి కల్పించామన్నారు. భూమిలేని ఎస్‌సిలు 6,724 మందికి భూములను మంజూరు చేశామన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లలో భాగంగా 42,814 మంది లబ్దిదారులకు జగన్న కాలనీల్లో ఇళ్లను మంజూరు చేశామన్నారు. వైఎస్సార్ చేయుత ద్వారా 26,592 మంది ఎస్‌సి మహిళలకు రూ.49.86 లక్షలు, జగన్న తోడు పథకంలో 3,274 మందికి లబ్ది చేకూర్చామని కలెక్టర్ వివరించారు. ఈసమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ డైరెక్టర్ డా.సునీల్‌కుమార్‌బాబు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్‌వో కె.మోహన్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై సందిగ్ధం

ఇవ్వలేదు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి జగనన్న కాలనీల్లో మాదిరిగానే వాలంటీర్ల ద్వారా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారులకు మూడు ఆప్షన్లు ఇచ్చారు. మొదటి ఆప్షన్లో సొంతంగా ఇల్లు కట్టుకుంటే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో విడతల వారీగా రూ.1.80 లక్షలు జమచేస్తారు. రెండో ఆప్షన్‌గా ఇంటి నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ అందించడంతోపాటు కూలీల ఖర్చును బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. మూడో ఆప్షన్‌గా ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వడంగా పేర్కొన్నారు. అయితే దాదాపు 70 శాతం మంది లబ్ధిదారులు మూడో ఆప్షన్‌కు మొగ్గుచూపారు. ప్రభుత్వం నిర్దేశించిన సొమ్ముకు ఇళ్ల నిర్మాణం సాధ్యం కాదని, పునాదులకే ఎక్కువ ఖర్చవుతుందని, అందువల్ల ప్రభుత్వమే ఇళ్లనిర్మాణం చేపట్టాలని మూడో అప్షన్ వైపు ఆసక్తి కనబర్చారు. తీరా ఇళ్ల నిర్మాణం ఇప్పట్లో జరగడంలేదని తెలియడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అంతేగాక ఇళ్ల నిర్మాణానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిందా అని బుధవారం జరిగిన విచారణ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. ఇందుకు ప్రభుత్వ న్యాయవాదుల నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేస్తూ కేసును ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

ప్రజలకు సత్వరమే ప్రభుత్వ సేవలు : వంశీ, అనిల్



పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీమోహన్

ప్రజాశక్తి-గన్నవరం

ప్రతి పేదవాడికి సంక్షేమం, ప్రభుత్వ పాలనను చేరువ చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం నిడమనూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేక సంక్షేమ పథకాలు అందని వారికి లబ్ధి చేకూర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి గ్రామంలో సురక్ష సభలు ఏర్పాటుచేసి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తారన్నారు. ప్రభుత్వం తరపున 11 రకాల ధ్రువీకరణ పత్రాలు పూర్తి ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం రంగారావు , ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జడ్పీటీసీ సువర్ణరాజు, తహాశీల్దార్, ఎంపిడివో, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, గ్రామ ప్రముఖులు, పార్టీ నాయకులు , కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

అందుబాటులోకి 11 రకాల సేవలు : కైలే

పమిడిముక్కల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందుబాటులోకి వచ్చాయని పామర్రు ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని ఆగినపర్రు సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు ద్వారా అన్ని తరగతుల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గ్రామ సర్పంచ్ కోట మణిరాజ్, వైఎస్సార్‌సిపి మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, ఎంపిడిఒ సుధా ప్రవీణ్, తహాశీల్దార్ బి.రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, అగినపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, వైసిపి నాయకులు శొంఠి వెంకటేశ్వరరావు, మారపాక మహేష్, పాతూరి చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండలం పరిధిలోని వేకనూరు గ్రామంలో అవనిగడ్డ సబ్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి నల్లగట్ల రమేష్ ఆధ్వర్యంలో ఉద్యానవన పంటలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ రకాలైన పథకాలు, మామిడి తోటల్లో యాజమాన్య పద్ధతులు, మామిడి కోత అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు వివరించారు. బిందు, తుంపర్ల సేద్యం అందుబాటులో ఉందని 5 ఎకరాలకు 90 శాతం సబ్సిడీ, ఐదు నుండి పది ఎకరాల వరకు 50 శాతం సబ్సిడీపై పరికరాలు అందజేయనున్నట్లు చెప్పారు. తుంపర్ల సేద్యానికి సంబంధించి ఐదు ఎకరాలకు 55 శాతం సబ్సిడీ ఐదు నుండి పది ఎకరాల వరకు 45 శాతం సబ్సిడీకి పరికరాలు అదేవిధంగా కూరగాయల పంటలకు సంబంధించి హెక్టారుకు రూ.3000 సబ్సిడీ ఉందని చెప్పారు. మామిడి తోటల విస్తరణ పథకం ద్వారా రూ.5320 అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ వి ఎన్, రైతులు పాల్గొన్నారు

స్పోర్ట్స్ కోటా రద్దును విరమించుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహకారంగా ఉన్న ప్రభుత్వం ఉద్యోగాల్లో క్రీడాకారులు, క్రీడలను ప్రోత్సహించేందుకు ఇస్తున్న అవకాశాన్ని ప్రభుత్వం రద్దు చేసేందుకు ప్రయత్నం చేయడాన్ని జై భీమ్ భారత్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ తెలిపారు. గురువారం అవనిగడ్డలో పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. రెజ్లర్లపై ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడటం దుర్మార్గపు చర్యగా ఖండించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలిపామన్నారు. జాతీయ స్థాయిలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు వాటి పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించడంతోపాటు వారికున్న అవకాశాలను కూడా రద్దు చేయాలని చూడటం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల తుఫాను బాబు, చిట్టా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కె వ్యాఖ్యలు బాధాకరం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బాప్తిజం ఘాట్ల ఏర్పాటు చేస్తానంటూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఐపిసి కరుణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. స్థానిక నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి టి.పౌల్, పాస్టర్ ప్రసాద్, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్ పాషా, వెంకన్న, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖర్, పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పి.వి ఫణి కుమార్, డివిజన్ ఇన్‌ఛార్జి కోస్తా మురళి, గోకుల్ శివ, చిన్ని, బోందిలి నాగమ్మ, రాజ్యలక్ష్మి, ఎస్సి సెల్ నాయకులు మోషే పాల్గొన్నారు.

రేపు తులసీచందు సంఘీభావ సభ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఈనెల ఎనిమిదో తేదీన జరగనున్న తులసి చందు సంఘీభావ సభను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమాచినేని జ్యోతి పిలుపునిచ్చారు. గురువారం ఉయ్యూరులోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐద్వా, సిఐటియు, ఐలు కృష్ణాజిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ సభను ఏర్పాటుచేశామన్నారు. ఇండిపెండెంట్ జర్నలిస్టుగా తనదైన భావాన్ని విశ్లేషిస్తున్న తులసి చందుపై సోషల్ మీడియాలో బెదిరింపులకు పాల్పడటం నేరమని ఖండించారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన సంఘీభావ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, జర్నలిస్టులు, ప్రజా సంఘ నాయకులు పాల్గొని తులసిచందుకు సంఘీభావంగా నిలవాలని కోరారు. ఫాసిస్ట్ హిందుత్వ శక్తుల పైశాచిక వేటను తిప్పికొడదాం, ప్రముఖ పాత్రికేయురాలు తులసి చందుకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. ఈ సభకు ప్రముఖ పాత్రికేయురాలు, సామాజిక కార్యకర్త సి.వనజ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, ప్రముఖ అడ్వకేట్ వి.కోటేశ్వరరావు హాజరవుతారని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న బి.వి.శ్రీనివాస్

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఉపాధి కూలీల్లో కుటుంబంలోని ప్రతిఒక్కరికీ 100 రోజులు పని దినాలు కల్పించాలని సిపిఎం మండల నాయకులు బి.వి.శ్రీనివాస్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో ఉపాధి కూలీలతో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్రపు డెక్క, జంగిల్ క్లియరెన్స్ తదితర పనులను కూడా ఉపాధి పనుల్లో అవకాశం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ మస్తరు విధానాన్ని నిలిపేయాలనీ, కనీసవేతనం రోజుకు రూ.600 ఇవ్వాలనీ, మేస్త్రీ (మేట్)లకు రూ.10 పారితోషికం,టచ్ ఫోన్ ఇవ్వాలనీ, ఎఫ్‌ఎకు రూ.26 వేతనం ఇచ్చి పర్మినెంట్ చేయాలనీ, కూలీలకు రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మాదాసు మురళీకృష్ణ, కార్యదర్శిగా కటికిల యాకోబు, సహాయ కార్యదర్శిగా రేణుకా రాజు, ఉపాధ్యక్షులుగా పాములు, కమిటీ సభ్యులుగా తోట నాగపుష్పవతి, పాలేటి రమాదేవి, ఎం.కృష్ణ లీల, కట్ట సాయిమణి, కాగిత భవాని, గరికిముక్కు కుమారి, జంగం కుమారి, గంట రుకమ్మ, పరిసిపోగు ఏసుదీవేనమ్మ, కటికల గురవమ్మ, పండే అమలేశ్వరమ్మ, పామర్తి కుమారి, మన్నెం వీరకుమారిలను ఎన్నుకున్నారు.

మందిరం పక్కన చెత్త సేకరణ కేంద్రం దుర్మార్గం

ఆర్య వైశ్య ప్రముఖుడు గోకవరపు సునీల్

ప్రజాశక్తి-గుడివాడ

పట్టణం నడ్డిబొడ్డులోని తుమ్మల రామబ్రహ్మం పార్కులో ఆర్యవైశ్య కళ్యాణ మందిరం పక్కనే చెత్త సేకరణ కేంద్రం ఏర్పాటు చేయటం దుర్మార్గపు చర్యగా ఆర్యవైశ్య ప్రముఖుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్‌కుమార్ మండిపడ్డారు. గురువారం స్థానిక తుమ్మల రామబ్రహ్మం పార్కులో ఆర్యవైశ్య ప్రముఖులు తిరివీధి సుబ్బారావు, దోసపాటి హరిప్రసాద్, యేక్కల మణిదీప్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రామబ్రహ్మం పార్కుని అనుకుని దేవాలయం, పోలీసుస్టేషన్, అసుప్రతి, సచివాలయం ఉన్న చోట ఎమ్మెల్యే కొడాలి ఆదేశాలతో మున్సిపల్ అధికారులు చెత్తసేకరణ కేంద్రం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఉన్న చోట చెత్త సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. ఎమ్మెల్యే ఇలాంటి చర్యలు తీసుకోవడం బాధాకరమన్నారు. వెంటనే చెత్త సేకరణ కేంద్రాన్ని తొలగించాలనీ, లేని పక్షంలో కోర్టుకు వెళ్తామన్నారు.

పెంపుడు కుక్కలతో జాగ్రత్త : డాక్టర్ శ్రీదేవి

గన్నవరం : ప్రపంచ కుక్కల దినోత్సవం సందర్భంగా గురువారం గన్నవరంలోని ఎన్టీఆర్ పశు వైద్య కేంద్రంలో 113 కుక్కలకు రేబిస్ టీకాలు ఉచితంగా వేశారు. ఈ శిబిరాన్ని ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీదేవి ప్రారంభించి మాట్లాడారు. కుక్కల నుండి సంక్రమించే వ్యాధులు పట్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కుక్కలు కరిసిన మనుషులకు ఎలాంటి ప్రమాదం లేకుండా యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ ఉచితంగా పంపిణీ చేస్తూ గ్రామంలో ఉండే పెంపుడు కుక్కలు అన్నింటికి కూడా టీకా వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ కే.సురేష్, డాక్టర్ వి. దేవి ప్రసాద్, డాక్టర్ చంద్ర ప్రసాద్, డాక్టర్ మక్కిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానానికి 23 సెంట్లు కేటాయింపు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామశివారు దళితవాడ శ్మశానభూమి నిమిత్తం 23 సెంట్ల భూమిని కేటాయిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజబాబు రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. గత 100 సంవత్సరాలుగా శ్మశానభూమి లేని ఆనందపురం దళితవాడ సమస్యపై ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామశివారు ఆనందపురం దళితవాడలో 250 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. ఆనందపురం ప్రక్కనే ఉన్న చిన ఓగిరాల రెవెన్యూ గ్రామ సర్వే నం.5లోని పుల్లేరు కాలువకట్టను శ్మశానభూమిగా వినియోగిస్తున్నారు. గతంలో ఉయ్యూరు తహాశీల్దారు, ఆర్‌డిఒకు విన్నవించినా పట్టించుకోలేదు. రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదుచేయటంతో సెప్టెంబరు 22 నుంచి లోకాయుక్త ఈ కేసును విచారిస్తోంది.

వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు

పెనమలూరు : ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపి వైఎస్సార్ టిఎఫ్) రాష్ట్ర కార్యవర్గంలోని కృష్ణాజిల్లాకు చెందిన ఇద్దరికి చోటుదక్కింది. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు వి.విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో వైఎస్సార్‌టిఎఫ్ రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది. కృష్ణాజిల్లాకు చెందిన ధూళిపాడి శివశంకర్ ఉపాధ్యక్షుడిగాను, రాష్ట్ర కార్యదర్శిగా తోట సాంబశివరావును ఎన్నుకున్నారు.



ధూళిపాడి శివశంకర్, తోట సాంబశివరావు నియామకం పట్ల జిల్లా అధ్యక్షులు ఎం.వి.మహంకాళిరావు, ప్రధాన కార్యదర్శి వి.వి.చంద్రశేఖర్‌రెడ్డితోపాటు చిన్నం వెంకటరమణ, జీవన్‌ప్రకాష్, వి.చంద్రశేఖరరావు, ఎం.వెంకట్రావు, భానుకిశోర్, కె.హనుమంతరావు, కె.శివనాగేశ్వరరావు, వి.అనిల్‌కుమార్, జయరాజు, ఆల్‌బర్ట్‌రాజు, బీరం శ్రీనివాసరావు హర్షం ప్రకటించారు.

షెడ్యూల్ కులాలకు కేటాయింపులు అభినందనీయం

జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యురాలు అంజుబాల

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాగున్నాయని ముఖ్యంగా షెడ్యూల్ కులాలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం పట్ల జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు డా. అంజుబాల అభినందించారు. జిల్లాలో షెడ్యూల్ కులాలకు అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును గురువారం జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు డా. అంజుబాల, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భగా ఎస్సీ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం షెడ్యూల కులాల జాతీయ కమీషన్ ఏర్పాటు చేయడం జరిగిందని కమీషన్ ఆయా వర్గాల సంక్షేమం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ ఉంటుందన్నారు. షెడ్యూల్ కులాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షిస్తూ విద్యా, వైద్య, ఆర్థిక, సామాజిక ప్రయోజనాల లబ్దిని ఆయా వర్గాలు పూర్తి స్థాయిలో అందేవిధంగా కమీషన్ పర్యవేక్షిస్తుందని జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు డా. అంజుబాల అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం అత్యత్భుతం అని ఈ విధానాన్ని ఆలోచన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కమీషన్ సభ్యులు అంజు బాల ప్రత్యేక అభినందించారు. విద్య పరంగా షెడ్యూల్ కులాలకు అందిస్తున్న సేవలను కమీషన్ సభ్యులు సమీక్షిస్తూ షెడ్యూల్ కులాలకు చెందిన వర్గాలకు విద్య రంగంలో అందిస్తున్న పథకాల లబ్ది చేకూర్చాలన్నారు. జగనన్న వసతి దీవెన, జగనన్న విద్య దీవెన పథకాల ద్వారా షెడ్యూల్ కులాలకు ఆర్థిక చేయూతను అందించి ఉన్నత స్థాయి లో ఉండేలా ప్రత్యేకంగా పథకాలను రూపొందిచడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముద్ర యోజన, స్టాండప్ ఇండియా రుణాలను షెడ్యూల్ కులాలకు చెందిన వర్గాలకు మంజూరు చేసిన ఋణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ... జిల్లాలో 22 లక్షల 18 వేల మంది జనాభా ఉన్నారని, వీరిలో 4 లక్షలకు పైగా షెడ్యూల్ కులాలకు చెందిన జనాభా ఉన్నారని , జనాభా పరంగా వీరి శాతం21.47 గా ఉన్నారన్నారు. సాంఘిక సంక్షేమ సవతి గృహాల్లో 933 మంది విద్యార్థులకు వసతి కల్పించామన్నారు. భూమి లేని షెడ్యూల్‌కులాలకు చెందిన 6, 724 మంది లబ్దిదారులకు భూములను మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదలందరికీ ఇళ్ల లో భాగంగా 42,814 మంది లబ్దిదారులకు జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలను మంజూరు చేశామన్నారు. ఈ సమావేశంలో నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్‌కుమార్ బాబు, జాయింట్‌కలెక్టర్ డాక్టర్ పి సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ఒ కె మోహన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యురాలు అంజుబాలాకు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ డిల్లీరావు



అంబులెన్సులు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త అంబులెన్సును ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి నూతనంగా మంజూరైన రెండు అంబులెన్స్‌లను గురువారం జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగుడెంలో ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ఆపద సమయంలో అత్యవసర సేవలు అందించే 108 అంబులెన్స్ వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేశారన్నారు. ప్రజల వద్దకే పాలన విధంగా రోగుల వద్దకే వెళ్లి వారిని తీసుకొని సంబంధిత వైద్యశాలలకు చేర్చి ఆపద సమయంలో వారికి ఈ 108 అంబులెన్సులు ప్రాణ రక్షణ కల్పిస్తున్నాయని అన్నారు. నూతనంగా ప్రారంభించిన అంబులెన్సు జగ్గయ్యపేట మండలానికి ఒకటి, వత్సవాయి మండలానికి ఒకటి చొప్పున కేటాయించారని తెలిపారు. ఆపద సమయంలో రోగులు, ప్రమాదంలో గురైన క్షతగాత్రులు గాని వారిని చూసినవారు కానీ వారి ప్రాణాలను రక్షించేందుకు 108 నెంబర్కు కాల్ చేసి ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, వార్డ్ కౌన్సిలర్లు సాదుపాటి రాజు, దువ్వల రామకష్ణ, హాస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్

అర్హులందరికీ సర్టిఫికెట్లు : దుర్గ

ప్రజాశక్తి-విజయవాడ: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు అయ్యేందుకు వాటి కోసం అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్స్‌ను సత్వరమే ఇచ్చేందుకు సచివాలయ ఉద్యోగులు పని చేయాలని డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ కోరారు. స్థానిక 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లో 71, 72 సచివాలయాలపైన ఉన్న ఆఫీసులో జగనన్న సురక్ష శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. 68, 69, 70, 71, 72 సచివాలయా వాలంటీర్లు, కన్వీనర్లు, గహ సారథులతో నిర్వహించిన ఈ సమావేశానుద్దేశించి బెల్లందుర్గ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 21తారీకు కల్లా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చడానికి అవసరమైన సర్టిఫికెట్స్‌ను మంజూరుకు సచివాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, డివిజన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కెనరా రోబెకో మల్టీక్యాప్ ఫండ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ మల్టీ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్లు సంస్థ సీఈవోఎ రజనీష్ ఒక ప్రకటనలతో తెలిపారు. ఇది ఈ క్విటీ మార్కెట్ల అత్యంత విలువైన ప్రయోజనాలను పెట్టుబడిదారులకు అందించేందుకు ఉద్దేశించినట్లు తెలిపారు. ఈ ఫండ్ ద్వారా వచ్చిన మొత్తాన్ని వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్ల కంపెనీల్లో పెట్టుబడులు పెడతారన్నారు. దీర్ఘకాలిక ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఈ ఫండ్ ఉపయోగపడుతుందన్నారు. కెనరా రోబెకో సంస్థ రానున్న కాలంలో వివిధ నూతన పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు.

10 నుండి ఇసుజు సర్వీస్ క్యాంప్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఈ నెల 10వ తేదీ నుండి ఇసుజు ఐ కేర్ మాన్‌సూన్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎస్.ఎస్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుజు డి మాక్స్ పికప్‌లు, ఎస్వీయూల శ్రేణి కోసం రూపొందించబడిన ఈసేవా శిబిరం దేశ వ్యాప్తంగా ఉన్న ఇసుజు వాహన యజమానులందరికీ అనేక రకాలుగా ప్రయోజనాలను అందిస్తుందన్నారు. అన్ని అధీకృత డీలర్ల వద్ద ఈ నెల 10వ తేదీన ప్రారంభమై 22వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అన్ని ఇసుజు వాహనాలు పూర్తి స్థాయి సర్వీస్‌తో పాటు కస్టమర్లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్లు, ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు.

గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని కష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాలలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2023- 24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల ను భర్తీ చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా అధికారి బి. సుమిత్రాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీజీపిసిఇటి (ఫ్రూ ్రూజుజు) 2023 మెరిట్ లిస్ట్ లో ఉన్నటువంటి విద్యార్థులకు ఈ నెల 11వ తేదీ మంగళవారం పామర్రు గురుకుల పాఠశాలలో ఉదయం గం. 9.00 లకు బాలురలకు, మరియు ఈనెల 12వ తేది బుధవారం వీరపనేనిగూడెం బాలికలకు గురుకుల పాఠశాలలో ఉదయం గం. 9.00 లకు బాలికలకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మెరిట్ లిస్ట్ లో ఉన్న విద్యార్థులు పైన పేర్కొన్న విధంగా సంబంధిత కౌన్సెలింగ్ కేంద్రానికి హాజరు కావాలని జిల్లా సమన్వయ అధికారి బి. సుమిత్రాదేవి ఆ ప్రకటనలో తెలిపారు.

11, 12 తేదీల్లో గురుకుల పాఠశాలల్లో ఖాళీ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



గురుకులాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మిగిలి ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు కౌన్సెలింగ్ నిర్వహించ నున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా అధికారి బి.సుమిత్రాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిజిపి సెట్ - 2023 మెరిట్ లిస్ట్‌లో ఉన్న విద్యార్థుల్లో బాలురకు ఈనెల 11వ తేదీ ఉదయం 9 గంటలకు పామర్రు గురుకుల పాఠశాలలో, బాలికలకు ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు వీరపనేనిగూడెం గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మెరిట్ బాబితాలో ఉన్న విద్యార్థులు ఆయా కౌన్సెలింగ్ కేంద్రాలకు హాజరు కావాలని ఆమె కోరారు.

వీధి, పెంపుడు కుక్కలకు టీకాలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన గురువారం 425 వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేశారు. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్య సంస్థ శ్రీ వెంకటేశ్వర్ల ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశు వర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.గోపీచంద్ మాట్లా డుతూ జంతువుల నుంచి మనుష లకు ప్రాణాంత కమైన వ్యాధులైన ర్యాబిస్, ఆంత్రా క్స్,



బ్రూసెల్లోసిస్ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పెంపుడు కుక్కలకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వీధి కుక్కల పట్ల ఎలా వ్యవహరించాలి, ర్యాబిస్‌పై అవగాన కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యానిమల్ హస్బెంబరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వి.గోపీచంద్, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ జి.సుజని, డాక్టర్ టి.సాయి గోపి, విఎంసి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్, పశుసంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా కరకట్ట ఇళ్ల పట్టాల రెగ్యులరైజేషన్‌కు కృషి : ఎంఎల్ఏ వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భవానీపురం 38, 40, 41వ డివిజన్ల పరిధిలోని కృష్ణా నది కరకట్ట ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్ల పట్టాలను రెగ్యులరైజ్ చేసేందుకు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్‌తో కలిసి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కరకట్ట ప్రాంతంలోని మూడు డివిజన్ల పరిధిలో దాదాపు 11 వందల ఇళ్ల వారు ఇళ్ల పట్టాలు కలిగి ఉన్నారని, ఆ పట్టాలను రెగ్యులరైజేషన్ కోసం ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. జెసి సంపత్ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు లోబడి సమస్య పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు షేక్ రెహమాతున్నీసా, యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎండీ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

